*ఎంతో దయాళువు మరియు అత్యంత ఉపకారి అయిన అల్లా పేరిట*

*మంచి ప్రవర్తన కొరకు మీ మధ్యమంచి పోటీ వాతావరణం ప్రోత్సహించడం కొరకు ఆయన ఈ స్వర్గాలను మరియు భూమిని సృష్టించాడు.*

హజ్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా™

(జకత్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా యొక్క ఒక యూనిట్ – రిజిస్టర్డ్ ట్రస్ట్)

ప్రపంచంలో ఉన్న ముస్లింలు అందరూ కూడా ఏదో ఒక సమయంలో హజ్ యాత్ర చేస్తారు. ఎల్లప్పుడూ కూడా ఎంపిక చేయబడ్డ కొంతమందిమాత్రమే హజ్ యాత్ర చేస్తారు. అది అల్లా యొక్క చట్టం ప్రకారం, ' ఎంపిక చేయబడ్డ కొంతమందిలో'‘మీరు ఉండేందుకు మీరు కూడా ఒక నిర్మాణాత్మకంగా ప్రయత్నించవచ్చు.

**హజ్ యాత్ర చేయాలనే మీ ప్రాథమిక మతపరమైన అవసరాన్ని తీర్చడం కొరకు మరియు ఎలాంటి వాణిజ్య ప్రయోజనాలకు వినియోగించకుండా సురక్షితంగా ఉంచడం కొరకు హెచ్.ఎఫ్.ఐ కట్టుబడి ఉంది.**

హజ్ ఖర్చులు ఏటికేడాది పెరుగుతున్నాయి. సరాసరిన ఒక ముస్లిం హజ్ కొరకు ఏడు నుంచి ఎనిమిది సంవత్సరాల పాటు పొదుపు చేయాల్సి ఉంటాయి. భారతీయ ముస్లింలు చాలా సందర్భాల్లో ఎంతో సంప్రదాయపద్ధతిలో, ఒక క్రమ రహితమైన విధానంలో పొదుపు చేస్తుంటారు. చాలా మంది పరుపు కింద లేదా ఒక కుండలోనో దాచిపెడుతుంటారు,కొంతమంది బ్యాంకు లాకర్ లో దాచిపెడుతుంటారు, అయితే ఈ విధానం సురక్షితమైనప్పటికీ కూడా, ఇటువిధంగా రిబాకు వ్యతిరేకమైనది.

మనంలో చాలామంది మన పొదుపు మొత్తాలను సాధారణ బ్యాంకింగ్ వ్యవస్థలో నిల్వ చేయడానికి ఇష్టపడరు, ఎందుకుంటే మనం ఒక పవిత్రమైన కార్యం కొరకు పొదుపు చేసే మొత్తాన్ని షరియాలో నిషేధించబడ్డ వడ్డీ ఆధారిత వాణిజ్య కార్యక్రమం కొరకు వినియోగించడమే దీనికి కారణం. అయితే ఆధునికకాలంలో మన చేసే పొదుపుగా గ్యారెంటీ లభించే మరో ప్రదేశం లేకపోవడం విచిత్రం.

**హజ్ కోసం చేసిన పొదుపు సామాజికాభివృద్ధికి అంకితం చేయబడుతుంది**

హజ్ కొరు పొదుపు చేయబడ్డ ఈ వ్యక్తిగత మొత్తాలను పోగు చేసినట్లయితే, పెద్దమొత్తంలో డబ్బును వృధాగా పడి ఉంటుంది మరియు ఎలాంటి ఆర్థిక కార్యక్రమం చేపట్టకుండా వృధాగా ఉంటుంది. ఇది ఇస్లాం స్ఫూర్తికి వ్యతిరేకం, అదేవిధంగా హజ్ యాత్ర కొరకు నిధులను ప్రోగు చేసేందుకు భూమిని మరియు ఆస్థిని అమ్మడం అనే విధానం అమల్లో ఉంది. మిల్లట్ లేదా వ్యక్తిగతంగా ఆర్థికాభివృద్ధికి ఇది ఏ మాత్రం దోహదపడదు.

**హజ్ కొరకు మీరు పొదుపు చేసే సమయంలోనే మీ యొక్క సావాబ్ వృద్ధి చెందించే విధంగా ఈ సమస్యకు సరైన పరిష్కారంతో హజ్ ఫండ్ ఆఫ్ ఇండియా ముందుకు వచ్చింది.** ఒక పవిత్ర కార్యక్రమం కొరకు మీ పొదుపు మొత్తాలను సురక్షితంగా ఉంచే ఒక సేవా సంస్థగా ఇది పనిచేస్తుంది. ఈ సర్వీస్ చట్టపరమైన అభ్యంతరాలను అధిగమించింది.

భారతదేశంలో ఉన్న ఏ ముస్లిం అయినా హెచ్.వై.ఐతో అతని లేదా ఆమె యొక్క హజ్ అకౌంట్ ప్రారంభించవచ్చు. ఏ సమయంలోనైనా హజ్ అకౌంట్లో చేయబడే డిపాజిట్లు వేల యొక్క గుణిజాలుగా ఉంటాయి.ఉదాహరణకు, 1,000, 2,000, 3,000, 4,000 లేదా 5,000..ఇలా వెయ్యి యొక్క గుణిజాలుగా ఉంటాయి. ఎలాంటి గరిష్ట పరిమితి లేదు.మీరు కోరుకున్న వాయిదాలను మీరు డిపాజిట్ చేయవచ్చు మరియు మీకు ఎప్పుడు సౌకర్యంగా ఉంటే అప్పుడు ఈ డిపాజిట్ చేయవచ్చు.

**హజ్ ఫండ్ ఆఫ్ ఇండియాతో డిపాజిట్లు చేయడం**

'హజ్ ఫండ్ ఆఫ్ ఇండియా, అకౌంట్ నెంబరు: 603020110000239, బ్యాంక్ ఆఫ్ ఇండియా' పేరిట మీరు మీ డబ్బుకు బ్యాంకు డ్రాఫ్ట్ తీయవచ్చు లేదా ' అకౌంట్ పేయీ' చెక్ ను దేశంలో ఎక్కడైనా ఉన్న బ్యాంక్ ఆఫ్ ఇండియాలో డిపాజిట్ చేయవచ్చు.

డ్రాఫ్ట్/ చెక్ వెనక, మీరు మీ యొక్క పూర్తి పేరు, చిరునామా మరియు ఫోన్ నెంబరు తప్పకుండా రాయాలి. దయచేసి, డ్రాఫ్ట్/ చెక్ యొక్క రెండు కాపీలను చేయండి. ఆ విధంగా చేసిన తరువాత, దయచేసి అకౌంట్ ఒపెనింగ్ ఫారం ( హెచ్.ఎఫ్.ఐ - ఎ) ను నింపండి మరియు మీ డ్రాఫ్ట్ లేదా చెక్ యొక్క ఫోటో కాపీతోపాటుగా, దానిని స్పీడ్ పోస్ట్ లేదా రిజిస్టర్డ్ పోస్టు ద్వారా ఈ దిగువ చిరునామాకు పంపండి:

**సిఈవో, హజ్ ఫండ్ ఆఫ్ ఇండియా, సిఐఎస్ఆర్ఎస్ హౌస్, 14, జంగ్ పురా బి, మథురా రోడ్, న్యూ ఢిల్లీ 110014**

**హజ్ ఫండ్ ఆఫ్ ఇండియా నుంచి విత్ డ్రా చేసుకోవడం**

మీరు ఎప్పుడైతే హజ్ యాత్రకు వెళ్లాలని అనుకుంటారో అప్పుడు విత్ డ్రా చేసుకోవడం ఎంతో సులభం.

హెచ్.వై.ఐ – బి ఫారంతో కూడిన దరఖాస్తును మాకు చేతికి ఇవ్వడం లేదా పోస్టు చేయడం చేయాలి. మీ పేరున లేదా హజ్ కమిటీ పేరిట లేదా మీ ట్రావెల్ ఏజెంట్ పేరిట మేం చెక్కు లేదా పే ఆర్డర్ జారీ చేస్తాయి. ఇది మీ యొక్క ఇష్టం. ఇది మీకు స్పీడ్ పోస్టు లేదా రిజిస్టర్డ్ పోస్టు ద్వారా పంపబడుతుంది లేదా మీరు స్వయంగా కలెక్ట్ చేసుకోవచ్చు.

హజ్ ఫండ్ ఆఫ్ ఇండియా యొక్క నిధులను సమాజాభివృద్ధి కొరకు వినియోగించడం

**హెచ్. ఎఫ్.ఐకు షరియా సలహా మండలి(** పూర్తి జాబితాను చూడండి) ఉంది, ఇది దీని యొక్క ఆర్థిక వ్యవహారాల్లో సలహా ఇవ్వడంతోపాటుగా పర్యవేక్షిస్తుంది. షరియా మార్గదర్శకాలకు అనుగుణంగా ఇది బహుముఖంగా పెట్టుబడులను పెడుతుంది.

హజ్ ఫండ్ ఆఫ్ ఇండియా యొక్క కొంతమొత్తం నిధులను పేద ముస్లింలకు స్వల్పకాలిక సూక్ష్మ రుణాలను ఇస్తుంది. ఉదాహరణకు, ఒక రిక్షా పుల్లర్ ఒక రిక్షాను కొనుగోలు చేశాడు( యజమానికి రోజు అద్దెను చెల్లించడానికి బదులుగా) తద్వారా అతడు చేసే పొదుపు నుంచి కొంత మొత్తాన్ని ఆరు నెలల కాలవ్యవధిలో ఎలాంటి వడ్డీ లేకుండా హజ్ ఫండ్ ఆఫ్ ఇండియాకు తిరిగి చెల్లిస్తాడు,

తద్వారా, ఒక రిక్షా పుల్లర్ ను ఆర్థికంగా బలోపేతం చేసిన తరువాత, ఆరు నెలలకు తిరిగి రుణ మొత్తం వెనక్కి వస్తుంది.

అదేవిధంగా, డిపాజిట్లపై హెచ్.ఎఫ్.ఐ  డిపాజిట్ దారుల తరపున మాత్ర సంస్థ అయిన జకత్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియాకు జకత్ చెల్లింపులు జరుపుతుంది.

డిపాజిటర్ల యొక్క మొత్తాల నుంచి సేకరించిన జకత్ ద్వారా హెచ్.ఎఫ్.ఐ గణనీయమైన సామాజిక సేవల్ని అందించడం అనేది ఖాతాదారులకు అదనపు సంతృప్తి లభిస్తుంది. జకత్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా ద్వారా నిర్ధిష్ట ఖురాన్ కేటగిరీల ప్రకారం అవసరం ఉన్న వారికి సాయం అందించడం కొరకు ఈ మొత్తం వినియోగించబడుతుంది.

ఆ విధంగా మీ యొక్క హజ్ పొదుపు మొత్తానికి ఒక సార్ధకత లభిస్తుంది , అదేవిధంగా అల్లా దయవల్ల హజ్ యాత్ర చేయడం ద్వారా, మీరు గొప్ప సవాబ్ పొందుతారు, ఎటువంటి పరిస్థితుల్లోనైనా, హజ్ యొక్క విస్తృత ప్రయోజం అనేది, '' వ్యక్తుల కంటే సమాజం ఎంతో ముఖ్యమైనది అనేది'' .

భారతీయ ముస్లింలు యుక్త వయస్సు వచ్చిన వెంటనే హజ్ యాత్ర చేయడం కొరకు చిన్న వయస్సులోనే పొదుపు చేయడం ప్రారంభించడాన్ని కూడా హెచ్.ఎఫ్.ఐ ప్రోత్సహిస్తుంది.పుణ్య యాత్ర(' అజమ్ – ఈ –హజ్') చేయడం కొరకు హెచ్.ఎఫ్.ఐ వద్ద ఒక అకౌంట్ కలిగి ఉండటం కొరకు భారతీయ ముస్లిం సమాజం యొక్క అన్ని వర్గాలు ఎంతో గర్వంగా నిలబడగలుగుతాయి.

చరిత్ర మొత్తం గమనించినట్లయితే, ' హజ్ ఎకానమీ' అనేది సంవృద్ధికి వనరు.నేటి గ్లోబల్ ఎకానమీలో,. హజ్ కు అనుబంధంగా ఉన్న నైపుణ్యాలు... వ్యూహాత్మకంగా పరపతి కల్పించడం ద్వారా.. దానిని సమాజాభివృద్ధి కొరకు ఉపయోగించవచ్చు.

నేటి ఆధునిక ప్రపంచంలో ఇస్లామిక్ బోధనలు ఎలా అమలు చేయవచ్చనే దానికి, అమలుచేసిన తరువాత, ఇది వ్యక్తిగతంగాను మరియు ఉలేమా కొరకు  ఎంత ఉపయోగకరమైనదనే దానికి హెచ్.ఎఫ్.ఐ ఒక ఉదాహరణగా నిలుస్తుంది.

హజ్ ఫౌండ్ యొక్క వివరాలు:

**ఉర్దూ:** హజ్  ఫౌండేషన్ యొక్క పాలసీలు ఇక్కడ క్లిక్ చేయండి

**ఇంగ్లిష్ :** హజ్ ఫౌండేషన్ యొక్క పాలసీలు,ఇక్కడ క్లిక్ చేయండి

**హజ్ ఫండ్ ఆఫ్ ఇండియా యొక్క అకౌంట్ ఎలా సృష్టించాలి**

ఇక్కడ లభ్యమయ్యే ' అకౌంట్ ఒపెనింగ్ ఫారం' ను దయచేసి డౌన్లోడ్ చేసుకొని, దానిని నింపండి. పూర్తి చేసిన ఫారంను స్పీడ్ పోస్టు లేదా రిజిస్టర్డ్ పోస్టు ద్వారా పేర్కొనబడ్డ చిరునామాకు పంపాలి. మీ చెక్కు లేదా బ్యాంక్ డ్రాఫ్టును ఏదైనా బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచీలో డిపాజిట్ చేయాలి. **అన్ని బ్రాంచీల యొక్క జాబితాను** ఇక్కడ క్లిక్ చేయడం ద్వారా మీరు చూడవచ్చు.

*హజ్ ఫండ్ ఆఫ్ ఇండియా అనేది భారతీయ ట్రేడ్ మార్క్ చట్టాలకు అనుగుణంగా రిజిస్టర్డ్ చేయబడ్డ ఒక ట్రేడ్ మార్క్.

ఏమైనా ప్రశ్నలు లేదా సందేహాలున్నట్లయితే, దయచేసి hajfundofindia@zakatindia.org కు ఈమెయిల్ చేయండి

(4/10కు అప్ డేట్ చేయబడింది)

**హజ్ కమిటీ ఆఫ్ ఇండియా**, సమాజాభివృద్ధికి మరియు పవిత్రమైన పుణ్యక్షేత్ర యాత్రకు రిబా రహిత మొత్తాన్ని పొదు చేయడం కొరకు **హజ్ ఫండ్ ఆఫ్ ఇండియా** పేరిట ఒక ప్రత్యేక విభాగాన్ని ప్రారంభించాలన్న ఆలోచన పట్ల సంతోషిస్తోంది.

" ప్రెస్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా' ద్వారా ఈ పథకానికి విస్తృతమైన ప్రచారాన్ని కల్పించాలి."

హజ్ కమిటీ ఆఫ్ ఇండియా

(Letter GEN/2010/1055, dt. 22 April, 2010)